# SBIT COLLEGE HOSTS GRAND BATHUKAMMA CELEBRATIONS

## ఎస్‌బిఐటిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : తెలంగాణ సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం ఎస్‌బిఐటి కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు బతుకమ్మ అద్దంపడుతుందన్నారు. ప్రపంచంలోనే పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతమన్నారు. మహిళలంతా ఎంతో సంతోషంగా ఈ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, జాయింట్ సెక్రటరీ గుండాల కవిత, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌బిఐటిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే



పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె.రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఖమ్మం, సెప్టెంబర్ 27 (జనంసాక్షి)
ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తే ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జి. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు.



2 లో..

Capital Information
www.capitalinformation.net
28 Sep 2025 - Page 7

# SBIT College Hosts Grand Bathukamma Celebrations



**(Capital Information)**

**Khammam Bureau,** September 27 : SBIT College celebrated the vibrant Bathukamma festival with great enthusiasm on Saturday at its campus, highlighting the rich cultural heritage of Telangana. College Chairman Gundala Krishna stated that Bathukamma represents Telangana's traditions and emphasized organizing such festivities in villages and towns to instill pride and preserve the state's cultural identity. The celebrations included competitions in traditional attire and flower arrangements, with winners being felicitated for their participation.

Speaking at the event, College Secretary & Correspondent Dr. G. Dhatri expressed happiness in celebrating the festival in front of students, noting the nine-day festivities are linked to local folklore and traditions, reflecting Telangana's cultural roots. Joint Secretary Gundala Kavita added that the festival combines historical significance with community participation, making it a meaningful celebration for all.

College Principal Dr. G. Raj Kumar remarked that such cultural events help students stay connected to their heritage, even in an era of rapid technological